
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జోగులాంబ గద్వాల
గురువారం 3, ఆగస్టు 2017, పేజీలు 20





3లో

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

గొర్రెల పంపిణీలో

జిల్లా ఫస్ట్

- 49సొసైటీలకు 2,492 యూనిట్లకు సరఫరా
- కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ
- పశుసంవర్ధక శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




నిత్యం ప్రజు సతమతమయ్యే వివాదాల్లో అధిక శాతం భూములకు సంబంధించినవే.. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా వాణికి భూవివాదాలకు చెందిన అర్జీలు ఎక్కువగా వస్తుంటాయి.. వీటిని చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైనది. ఆ మేరకు జమాబందీ లెక్కలు సరిచేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సర్వే చేసి నూతన పట్టాదారు పాసు పుస్తకాలు, పహాణీలు తయారు చేయనున్నట్లు తెలిసింది. రెవెన్యూ సిబ్బందితో పాటు తాత్కాలిక ప్రతిపాదన ఉద్యోగులను నియమించారు. వీరంతా కలిసి గ్రామాల్లో సర్వే జరిపి నివేదికలు రూపొందిస్తున్నారు. గ్రామాల్లో రైతుల వద్ద ఉన్న పురాతన నక్షాలతోనే వివాదాలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చేపడుతున్న జమాబందీ పకడ్బందీగా సాగుతోంది. మూడు నెలల్లో రైతులకు కొత్త పాసు పుస్తకాలు అందిస్తున్నట్లు సమాచారం.

● గద్వాల

భూవివాదాలకు చెక్

వార్త మధ్య పేజీలో..

- భూముల జమాబందీ
- సమస్యల పరిష్కారానికి సన్నద్ధం
- రైతు సమగ్ర సర్వేలో తేలిన భూవివరాల వ్యత్యాసం
- సరికొత్తగా భూముల రికార్డులు
- ప్రత్యేక సిబ్బందితో గ్రామాల వారీగా భూముల సర్వే
- రెవెన్యూతో పాటు తాత్కాలిక సిబ్బంది నియామకం
- సవరణల అనంతరం పక్కాగా నమోదు
- పురాతన నక్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతులు
- పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి
- మూడు నెలల్లో కొత్త పాసుపుస్తకాలు



1955 నాటి కాస్రా పహాణీనే ఇప్పటికి భూసంబంధ రికార్డులకు మూలాధారంగా నిలిచింది. అప్పటి నుంచి భూములకు సంబంధించి ఎలాంటి కొత్త రికార్డులు అందుబాటులో లేవు. గతంలో గ్రామాల్లో పట్వారీ వ్యవస్థ అమలులో ఉన్న సమయంలో కొంతవరకు భూములకు సంబంధించి రికార్డులు పక్కాగా నిర్వహించేవారనే అభిప్రాయాలున్నాయి

త్వరలో లెక్క పక్కా

జిల్లాలో 2,97,246 హెక్టార్ల భూములున్నాయి. ఇందులో ప్రభుత్వ, అటవీ భూముల, పట్టాభూములు పక్కాగా లెక్క తేలుస్తారు. రైతు సమగ్ర సర్వే ఆధారంగా జిల్లాలో 1,58,954మంది రైతులున్నారు. ఇందులో 1బీ రికార్డులో ఉన్న వారు 1,24,711 మంది కాగా 30,046 మంది వివరాలు ఇంకా అంతుచిక్కడం లేదు. రైతు జమాబందీతో ఇలాంటివి సరిచేస్తారు

ఖరీఫ్‌లో రైతులకు కాస్త ఊరట లభించనుంది. నారాయణపూర్ నుంచి జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు ఇరిగేషన్ అధికారులు సిద్ధపడుతున్నారు. గురువారం నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు 12వేల క్యూసెక్కులు విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జూరాలలో నీటి మట్టం 5.63 టీఎంసీలకు చేరుకున్నది.

రైతులకు ఊరట

- ఎత్తిపోతలకు ఊతం
- నారాయణపూర్ నుంచి జూరాలకు నీటి విడుదల
- జూరాల ప్రాజెక్టు 5.63టీఎంసీలకు చేరిన నీటి సామర్థ్యం
- 12 వేల క్యూసెక్కులు వదిలే అవకాశం
- ఖరీఫ్‌పై పెరిగిన ఆశలు

3లో



నిండుకుండలా నారాయణపూర్ ప్రాజెక్టు

- జూరాల అధికారుల్లో ఆందోళన
- నాగర్‌దొడ్డి అక్రమార్కులు ఎవరు..?
- డివిజన్ లో ఎటు చూసినా దీనిపైనే చర్చ
- ముంపు పరిహారం కథ కంచికి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

4లో



నాగర్‌దొడ్డి గ్రామం

అంతా గప్‌చుప్..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

● వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మX



ధరూర్: రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సబ్సిడీ ఎరువులను, విత్తనాలను అందిస్తున్నామని, అలాగే గతంలో రైతులు తీసుకున్న రుణమాఫీపై కూడా దృష్టి సారిస్తున్నామని ధరూర్ పీఏసీఎస్ చైర్మX సీసల వెంకటరెడ్డి తెలిపారు. ఆయన్న ఆంధ్రజ్యోతి బుధవారం ఇంటర్వ్యూ చేయగా పలు విషయాలు వెల్లడించారు.

సొసైటీ నుంచి రైతులకు ఎటువంటి సహకారం అందిస్తున్నారు?

రైతులకు సహకార సొసైటీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోంది. ముఖ్యంగా ఎరువులు, రుణాలు, తదితర వాటిని అందిస్తున్నాం.

ఇప్పటి వరకు రైతులకు ఎంతమేరకు ఎరువులు అందించారు?

గత నాలుగు సంవత్సరాల్లో కోటి రూపాయల పైగా విలువ చేసే ఎరువులు రైతులకు అందించాం. గతంలో పలుమార్లు ఎరువులు సరఫరా చేసిన ఘనత కూడా సహకార సంఘానిదే. ఎప్పుడూ రైతులను ఇబ్బంది పెట్టలేదు.

సొసైటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గతంలో పీఏసీఎస్ ఒడిదుడుకులో ఉండేది. వాటిని సరిదిద్ది అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. గతంలో తీసుకున్న రుణాలను కూడా రికవరీ చేసేవిధంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

కార్యాలయంలో సిబ్బంది కొరతా ఉందా?

ప్రస్తుతం కార్యాలయంలో ఎలాంటి సిబ్బంది కొరత లేదు. ఉన్న సిబ్బందితోనే పనులు పూర్తి స్థాయిలో కొనసాగిస్తాం. ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లైయితే రైతులకు తన దృష్టికి తీసుకురావాలి.

సహకార సమావేశాలు నిర్వహిస్తున్నారా?

ప్రతి రెండు నెలలకు ఒక సారి డైరెక్టర్లతో సహకార సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్నాం. ఏవైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని డైరెక్టర్‌లకు తెలుపుతున్నాం. మొత్తంగా తమ సొసైటీ రైతుల అభ్యున్నతికి నిత్యం కృషి చేస్తోంది.

మహిమాన్వితుడు కొండేటి ఆంజనేయుడు



స్వామి వారిఆలయం



ఆంజనేయ స్వామి మూలవిరాట్

- 150ఏళ్ల క్రితం ధరూరు సమీపంలో వ్యవసాయ పొలాల్లో విగ్రహ ప్రతిష్ఠ
- ఇక్కడ పూజలు చేస్తే పంటలు బాగా పండుతాయని రైతుల నమ్మకం
- ఆలయంలో నిద్రిస్తే రోగాలు సైతం మటుమాయం
- రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రాక
- దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయం

ధరూర్: మండల కేంద్రానికి కొద్దిదూరంలో సుమారు 150 ఏళ్ల క్రితం వెలసిన కొండేటి ఆంజనేయస్వామి మహిమాన్వితుడిగా ప్రసిద్ధి చెందాడు. ధరూర్ శివారులోని వ్యవసాయ పొలాల్లో ఆలయాన్ని నిర్మించి స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. స్వామి వారిని దర్శించుకుని ఏవైనా పంటలు వేస్తే అధిక దిగుబడి వస్తాయని ఇక్కడి రైతుల నమ్మకం. అంతేకాకుండా ఆయన సన్నిధిలో నిద్రించి వెళితే రోగాలు నయమవుతాయని కూడా భక్తులు నమ్ముతారు. అందుకే స్వామి వారు చాలామంది భక్తులకు ఇలవేల్పుగా కొనసాగుతున్నారు. ప్రతి శనివారంతో పాటు అమావాస్య నాడు ఇక్కడ ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ ఆలయం వ్యవసాయ పొలాల మధ్య ప్రశాంత వాతావరణంలో ఉండడంతో భక్తులు ఇక్కడికి కుటుంబ సమేతంగా వచ్చి ఆధ్యాత్మికత పాటు ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తుంటారు.

కొండేటి ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి స్థానిక ప్రాంతాలే గాక కర్ణాటక రాష్ట్రం రాయచూరు, మాన్వి, సింధనూరు తదితర ప్రాంతాల నుంచి సైతం భక్తులు పెద్దఎత్తున వస్తుంటారు. ప్రతి ఏటా ఇక్కడ భక్తులు దాసంగాలు కూడా నిర్వహిస్తారు. స్వామిని దర్శించి మొక్కుకుంటే అనుకున్న కోరికలు తీరతాయని భక్తులకు నమ్మకం.

ఆలయంలో నిద్ర చేస్తే రోగాలు మాయం..

అంజన్న స్వామి ఆలయం వద్ద నిద్రిస్తే రోగాలు నయమవుతాయని భక్తులకు నమ్మకం. గతంలో ఆలయ అభివృద్ధి జరగక ముందు కూడా కర్ణాటక నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి కుటుంబ సభ్యులతో నిద్ర చేసేవారు. క్రమేపి ధరూర్ చుట్టు పక్కల ప్రాంతాల వారు కూడా కొండేటి ఆంజనేయస్వామిని నమ్ముకుంటే ఎలాంటి రోగాలైన దరి చేరవని నమ్మారు. దీంతో భక్తులు ప్రతి శనివారంతో పాటు అమావాస్య రోజు కూడా పెద్దఎత్తున ఇక్కడికి వచ్చి నిద్రకు ఉపక్రమిస్తుంటారు.

ఆలయం దినదినాభివృద్ధి..

ఆలయం దినదిన అభివృద్ధి చెందింది. గతంలో చిన్నపాటి ఆలయం మాత్రమే ఉండేది. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఇక్కడ దర్శించుకోవడంతో తాము అనుకున్న పనులు నెరవేరడంతో ఆలయ అభివృద్ధి పనులు కొద్ది కొద్దిగా ప్రారంభించారు. ఆలయానికి ఇనుపగ్రిల్స్‌తో పాటు భక్తులకు తాగునీటి సౌకర్యార్థం నూతన బోరును కూడా వేయించారు. ఇటీవల పలువురు భక్తులు స్వామికి నూతన రథం చేయించి హనుమజ్జయంతి రోజున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రతి అమావాస్య రోజు అన్నదానం

ప్రతి అమావాస్యకు ఇక్కడికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహిస్తారు. భక్తులు ఎవరో ఒకరు ప్రతి అమావాస్య రోజు ఇక్కడ అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఆలయం వద్ద అన్నదానం చేస్తే సమస్యలు పరిష్కారమ వడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని భక్తుల నమ్మకం.

భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది..



దైవ సంకల్పంతోనే భక్తులు ఇక్కడికి వస్తుంటారు. గత 30 సంవత్సరాలుగా నేను ఇక్కడ పూజలు చేస్తున్నాను. ఇక్కడి మొక్కుకుంటే అనుకున్న కోరికలు తీరుతాయి. అందుకే గతంలో ఆలయానికి భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నేడు రథోత్సవ కార్యక్రమం వరకు ఆలయ అభివృద్ధి జరిగింది. ఈ దేవుడిని దర్శించుకుంటే పంటలు సైతం బాగా పండుతాయి.

\- సవారన్న, పూజారి

పడమటి అంజన్నకు నిత్య పూజలు

ఆధ్యాత్మికం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

ధరూర్: మండల కేంద్రంలో వెలసిన పడమటి ఆంజనేయస్వామికి పూజారులుగా కుర్వలు ఉండి నిత్య పూజలు చేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుంచి స్వామి వారికి నిత్యపూజలు చేసే పూజారి సవారన్న అంజన్నకు అపార భక్తుడు. ఒక రోజు తన శరీరంలోకి భగవంతుడు పూని నిత్యపూజలు చేయాలని ఆదేశించారని, అప్పుడు నుంచి స్వామిని తరిస్తూ నిత్య పూజలు చేస్తున్నానని ఆయన చెబుతుంటారు. ఈ క్రమంలో ఉదయాన్నే ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నట్లు తెలుపుతున్నారు. స్వామికి వివిధ అభిషేకాలతో పాటు కుంకుమార్చన, మహామంగళహారతి తదితర పూజలను నిత్యం చేస్తున్నానని పేర్కొంటున్నారు. అలాగే ఆలయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండి వచ్చే భక్తులకు అర్చనలు చేస్తున్నానని అంటున్నారు. ప్రజలు ఏదైనా నూతన వాహనాలు, వ్యవసాయ సామగ్రిని తీసుకువచ్చి పనులు కొనసాగిస్తే విజయం కలుగుతుందని ఆయన చెబుతున్నారు.

వృత్తి విద్యలో రాణిస్తేనే బంగారు భవిష్యత్X

● జేపీఎనX ఈసీ చైర్మX కేఎస్ రవికుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: వృత్తివిద్యలో ప్రతిభ కనబరిస్తేనే బంగారు భవిష్యత్X ఉంటుందని జేపీఎనX ఈసీ చైర్మX కేఎస్ రవికుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని కళాశాల ఆవరణలో బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియెంటేషనX కార్యక్రమం జరిగింది. ఇందులో రవికుమార్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఇంటర్ విద్యకు, వృత్తి విద్యలకు చాలా వ్యత్యాసం ఉంటుందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యనభ్యసించే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నారు. విద్యాపరమైన అంశాలు, సహపాఠ్య అంశాలు, ప్లేస్‌మెంట్ శిక్షణ ఇలా అన్ని విభాగాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. ఇంజనీరింగ్‌లో చేరిన తరువాత నైపుణ్యాలను మెరుగుపరుచుకుని నాలుగో ఏడాది క్యాంపస్ సెలెక్షనX లో ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదవాలని సూచించారు. నాలుగేళ్లు కష్టపడి చదివితే నలభై ఏళ్ల జీవితం బంగారుమయమవుతుందని గుర్తు చేశారు. కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 16 వందల మంది వివిధ దేశాలలో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని రవికుమార్ గుర్తు చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ వెకట రామారావు, ప్రిన్సిపాల్ మురళి, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేపీఎనX ఈసీ చైర్మX

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● బుచ్చన్న, టీటీయూ జిల్లా అధ్యక్షుడు

లీడర్ వాయిస్



ధరూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షనX విధానాన్ని అమలు చేయాలని టీటీయూ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఏకీకృత సర్వీస్ విధా నాన్ని అమలు చేయాలని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓటీసీ విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయులకు పదోన్నతుల ను పునరుద్ధరించాలన్నారు. వెంటనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయా లని, ప్రధానంగా ప్రతి తరగతి గదికి ఉపాధ్యాయులను నియమించాలని తెలిపారు. విద్యా విధానంలో నూతన ఒరవడిని తీసుకురావాలని, రాష్ట్ర సరిహద్దుల్లో పని చేస్తున్న ఉద్యోగులకు పక్క రాష్ట్రంలో వైద్యం చేయించుకోవడానికి హెల్త్‌స్కీం, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. పలు పాఠశాలలో అదనపు గదులు ప్రహారి, వంట గదులను నిర్మించాలని అన్నారు.

‘ఆంధ్రాబ్యాంక్‌కు మేనేజర్‌ను నియమించాలి’

వడ్డేపల్లి: మండల కేంద్రమైన శాంతినగర్‌లో గల ఆంధ్రాబ్యాంకుకు మేనేజర్‌ను నియమించాలని మండల రైతులు కోరుతున్నారు. ఇరవై రోజులుగా మేనేజర్ లేకపోవటంతో బ్యాంకులో తమ పనులు సాగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణాల కోసం ప్రతిరోజూ బ్యాంకు చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నామని, మేనేజర్ లేకపోవడంతో సిబ్బంది పనులు చేయడం లేదన్నారు. పంటలకు పెట్టుబడులు కావాల్సిన సమయంలో మేనేజర్ బదిలీచేయటం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే మేనేజర్‌ను నియమించాలని కోరారు.

ఆటో బోల్తా పలువురికి గాయాలు


గాయపడ్డ ప్రయాణికులు

అయిజ:అదుపుతప్పి ఆటో బోల్తా పడటంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం మేడికొండ నుంచి తుపతురాల మీదుగా ప్రయాణికులతోవస్తున్న ఆటో అదుపు తప్పింది. ఇందులో ప్రయాణిస్తున్న మేడికొండకి చెందిన బోయ చిన్న తిమ్మన్న, రాముడు గాయపడ్డారు. తుపతురాలకి చెందిన కుర్వ మారెప్పకు సైతం గాయాలు కావటంతో చికిత్సనిమిత్తం అయిజలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు వహించాలని బాధితులు కోరారు.

రైతులకు ఊరట

- నారాయణపూర్ నుంచి జూరాలకు నీటి విడుదల
- ఖరీఫ్‌పై పెరిగిన ఆశలు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

ఆంధ్రజ్యోతి, గద్వాల: జూరాల కింద ఉన్న ఎత్తిపోతల పథకాలకు నారాయణపూర్ నుంచి వస్తున్న నీరు ఊరటనిచ్చింది. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో జూరాల ప్రాజెక్టు నేడు 5.63 టీఎంసీలకు చేరుకుంది. రోజుకి 4వేల నుంచి 5వేల క్యూసెక్కుల నీటిని భీమా 1కి సమాంతర కాలువ నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌కు విడుదల చేస్తున్నారు. వీటితో పాటు మరో 1000 క్యూసెక్కులు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఎత్తిపోతల ప్రారంభించిన రెండు రోజులకే పంపులు నడవని పరిస్థితి నెలకొంది. దీనికి ప్రధాన కారణం బ్యాక్‌వాటర్ పూర్తిగా ప్రాజెక్టు నుంచి తగ్గిపోవడంతో నడుస్తున్న ఒక్కొక్క పంపు కూడా నడవలేని పరిస్థితికి చేరుకున్నాయి. నారాయణపూర్‌ప్రాజెక్టు నుంచి నారాయణపూర్ జలవిద్యుత్ నుంచి వస్తున్న 6వేల క్యూసెక్కులు కృష్ణానది నుంచి జూరాలకు వస్తున్న క్రమంలో బుధవారం 4500 క్యూసెక్కులు నీరు వచ్చింది. నేటి నుంచి ఈ ప్రభావం మరింత పెరగనుంది. ఈరాత్రికి నారాయణపూర్ క్రస్టు గేట్లు తెరిచి మరో 12వేల క్యూసెక్కులను విడుదల చేసేఅవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఇటు క్రస్టు గేట్ల నుంచి వచ్చే నీటితో పాటు జూరాల జలవిద్యుత్ నీరు మొత్తంగా జూరాలకు వచ్చి చేరే అవకాశం ఉండడంతో ఎత్తిపోతల పథకాలకు అవసరమైన నీటిని వాడుకోవడానికి వీలుకానుంది.


నారాయణపూర్ నుంచి కృష్ణానదిలోకి వస్తున్న నీరు


ప్రస్తుతం జూరాలలో నిండి ఉన్న నీరు

● ప్రస్తుతం భీమా రెండో కెనాల్‌కు 283 క్యూసెక్కులు, ప్యారలెల్ కెనాల్‌కు 965 క్యూసెక్కులు, కుడి కాలువకు 716 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 900 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 315 క్యూసెక్కులు, భీమా1కు 650, నెట్టెంపాడుకు 750 క్యూసెక్కుల నీటిని ప్రస్తుతం వదులుతున్నారు. నారాయణపూర్ నుంచి పెద్ద మొత్తంలో నీరు వస్తే ఎత్తిపోతలకు సంబంధించి రెండో పంపును కూడా ప్రారంభించే అవకాశం ఉంటుంది. ఏది ఏమైనా వారం రోజుల పాటు ఎలాంటి డోకా లేకుండా జూరాల నుంచి సాగునీరు అందే అవకాశం ఉంది.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- ఎమ్మెల్యే డీకే అరుణ
- ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
- జడ్పీచైర్మన్ బండారి భాస్కర్

గద్వాలటౌన్:విద్యావంతులైన యువకులు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీడబ్ల్యూఆర్‌సీ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే డీకే అరుణ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలో బోరుపంపు ఏర్పాటుకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో అనంతరెడ్డి, గద్వాల ఎంపీపీ సుభాన్, మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్ గడ్డంకృష్ణారెడ్డి , ఏవో చిన్నస్వామి, ఐడీఎంలు ఆనందం, రాజేంద్రప్రసాద్, నర్సింహారెడ్డి, రామమూర్తి, మంగమ్మ, ట్రైనర్లు మహేష్, అతార్, శశి పాల్గొన్నారు.


శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీకే అరుణ



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న పశు సంవర్ధక శాఖ అధికారులు

గొర్రెల పంపిణీలో జిల్లా ఫస్ట్

ఆంధ్రజ్యోతి, గద్వాల: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సబ్సిడీపై గొర్రెల పంపిణీ కార్యక్రమం లక్ష్యసాధనలో జోగుళాంబ గద్వాల జిల్లా ముందుస్థానంలో ఉన్నదని కలెక్టర్ రజత్ కుమార్ షైనీ అన్నారు. బుధవారం పశుసంవర్ధకశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సురేష్‌చందా, మత్స్యశాఖ కమిషనర్ సుభద్ర, ఉన్నతాధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఇప్పటి వరకు 12 మండలాల్లోని 49సొసైటీలకు 2492 యూనిట్లకు సరఫరా చేయబడుతున్నదని అందుకు అమ్మకందార్లతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. నిధులు సరిపడనంత లేనందున మొత్తం యూనిట్లు తీసుకురాలేదని నిధులు వచ్చిన వెంటనే అన్ని యూనిట్లు కొనుగోలు చేసి లబ్దిదారులకు సరఫరా చేస్తామన్నారు. జిల్లాలో కేవలం 17మంది పశువైద్యులున్నారని వారు పశువుల కొనుగోలు, జియో ట్యాగింగ్ వంటి కార్యక్రమాల్లో ఉన్నారన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తీసుకున్న గొర్రెలకు ఫొటో ట్యాగ్ చేయించి ఆన్‌లైన్‌లో పెట్టాలన్నారు. బీమా వంటి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో అటవీశాఖ, ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో సంప్రదించి పశువుల మేత పెంచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెలకు టీకాలు, మందులు అవసరముంటే జిల్లా కలెక్టర్లు అడిగితే బడ్జెట్ కేటాయించి సరఫరా చేస్తామన్నారు. త్వరలో పశువుల చికిత్స కోసం మొబైల్ వాహనాలు అందుబాటులో తెస్తామని, నియోజకవర్గాల వారీగా వీటిని పంపిణీ చేస్తామన్నారు. ఎక్కడైనా పశువులకు రోగాలు వస్తే 196కు డయల్ చేస్తే వెంబడే డాక్టర్లు అక్కడకు చేరుకుని వైద్యం చేస్తారన్నారు. మత్స్యశాఖ కమిషనర్ సుభద్ర మాట్లాడుతూ 2017 సీజన్‌లో చేపల సొసైటీలకు చేపలు ఉచితంగా సరఫరా చేయబడతాయని, అందుకు జిల్లాలో ఉన్న పరిస్థితులు, ఎన్ని సొసైటీలు ఉన్నాయో ఒక నివేదిక తయారు చేసుకోవాలన్నారు. సొసైటీ లేని చోట ఎస్సీ, ఎస్టీలను కూడా చేపలు పెంచుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. చెరువుల్లో చేపలు వేసేసమయానికి ఫొటో, వీడియోగ్రాఫర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇందుకు కలెక్టర్ మాట్లాడుతూ చేపల పెంపకంపై ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డీఆర్వో వేణుగోపాల్, పశుసంవర్ధక శాఖ ఏడీ సూర్యప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటకు చేరుకున్న అప్ బస్సు యాత్ర

కొత్తకోట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించడానికి చేపట్టిన అప్ బస్సు యాత్ర బుధవారం కొత్తకోటకు చేరుకుంది. ఈ సందర్భంగా చౌరస్తాలో అప్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సుధాకిరణ్ మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వాలు కల్పించకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యల ని వారణకు స్వామినాథన్ కమీషన్ చూయించిన విధానాలను ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. వ్యవసాయ రంగ సమస్యలు ప్రభుత్వాలు సృష్టించినవేనని పేర్కొన్నారు.

ఉపాధికి ఉరి తాళ్లు



మల్దకల్ సంతలో తాళ్లు అమ్ముతున్న వ్యాపారులు

- కనుమరుగవుతోన్న మల్దకల్ పశువుల సంత
- రోడ్డున పడ్డ తాళ్ల వ్యాపారులు
- వలసలు వెళుతున్న కుటుంబాలు
- మరికొందరు ప్రత్యామ్నాయ పనుల్లో నిమగ్నం
- ప్రభుత్వం ఉపాధి చూపాలంటున్న గ్రామాల ప్రజలు

మల్దకల్: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే పేరుగాంచింది మల్దకల్ పశువుల సంత. ప్రతి శని వారం పశువుల అమ్మకాలు, కొనుగోలుకు అన్నిమండలాల్లోని రైతులు వస్తుండటంతో కళకళలాడేది. ఈ సంతపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం సాగించేవి. ప్రస్తుతం ఈ సంత ఆధారణను కోల్పోయింది. నేడు కనుమరుగయ్యే స్థాయికి చేరుకుంది. చిరువ్యాపారులు హోటళ్లు, పాన్‌షాపులు నడిపి పొట్టపోసుకొనేవారు. ముఖ్యంగా నీలిపల్లి అమరవాయి, మల్దకల్ గ్రామాల్లో పదుల సంఖ్యలో కుటుంబాలు వివిధరకాలైన తాళ్లను అందంగా తయారు చేసి సంతలో అమ్మేవారు. సంత కనుమరుగు కావడంతో తాళ్లుఅమ్మేవారు రోడ్డున పడినట్టయింది. తాళ్లను తయారు చేసే నైపుణ్యం ఉన్నాఅవి కొనేవారు లేక పోవడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదని వాపోతు న్నారు. చాలా కుటుంబాలు జీవనోపాధికి ఇతర ప్రాంతాలకు వలసవెళ్లగా మరికొందరు చేతి పనిని మానుకోలేక జరిగిన కాడికే వ్యాపారం అంటూ దిగాలు చెందుతున్నారు. ఒకప్పుడు దర్జాగా బతికిన వారు నేడు దయనీయ జీవి తం గడుపుతున్నారు. ప్రభుత్వం కూడా చిరువ్యాపారులైన తమకు చేయూత నివ్వడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అమ్మకాలు అంతంత మాత్రమే..



ఒకప్పుడు శనివారం సంతలో వివిధరకాలైన తాళ్లు అమ్మి రూ.5వేల దాకా సంపాదించేదాన్ని. నెలంతా కుటుంబానికి సరిపడా సరులకులు వచ్చేవి. ప్రస్తుతం పశువుల సంత కనుమరుగు కావడంతో తాళ్లనేసినా బేరాలు లేక జీవనం కష్టంగా మారింది.

సంతోషమ్మ అమరవాయి

రోజంతా ఎదురు చూచినా కొనేవారు లేరు..



పశువుల సంత జరిగే రోజుల్లో పశువుని కోన్న ప్రతి రైతు కొత్త తాడు కొనేవారు. సంతపై మేమంతా ఆధారపడి జీవించేవాళ్లం. ప్రస్తుతం తాళ్ల అమ్మకానికి పెట్టినా ఎవరూ కొనడం లేదు. బేరాలు లేక పస్తులుండే పరిస్థితి ఉంది. ప్రభుత్వమే తమను ఆదుకోవాలి.

హనుమంతు నీలిపల్లి

ఇంటర్వ్యూ

మహిళాభ్యుదయమే లక్ష్యం

● సాంబశివుడు, ఐకేపీ ఏపీఎం



మల్దకల్: ప్రభుత్వ పథకాలను మహిళలకు అందుబాటులోకి తెచ్చి వారిని ఆర్థికంగా ఎదిగేం దుకు దోహద పడతామని మండల మహిళా సమాఖ్య ఏపీఎం సాంభశివుడు ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూకు తెలిపారు.

మహిళా సమాఖ్యలో ఎన్నిగ్రామ సంఘాలున్నాయి?

మండలంలోని 18గ్రామ పంచాయతీల పరిధిలో 738 గ్రామ సంఘాలు ఉన్నాయి. ఇందులో 8,856 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు.

ఎన్ని సంఘాలకు రుణాలిచ్చారు?

మండలంలో యూనియన్‌బ్యాంకు, మల్దకల్ ఏపీజీవీబీ, ఎల్కూరు ఏపీజీవీబీ, గద్వాల ఎస్‌బీఐ పరిధిలో 700సంఘాలకు రూ.22.50కోట్ల రుణాలిచ్చాం.

శ్రీనిధి రుణాలు ఎన్ని సంఘాలకు ఇచ్చారు. ఎంత రికవరీ చేశారు?

2012 నుంచి ఇప్పటివరకు 250 సంఘాలకు రూ.3.50కోట్లు ఇప్పించాం. రికవరీ 97 శాతం చేశాం. మండల సమాఖ్యను రికవరీలో ఎఫ్ గ్రేడ్ నుంచి సి గ్రేడ్‌కు తీసుకెళ్లాం.

సంఘాల పటిష్టతకు చర్య తీసుకున్నారా?

సంఘాల పటిష్టతకు నెలలో రెండు సమావేశాలు నిర్వహిస్తాం. పొదుపు, పుస్తకాల నిర్వహణ బ్యాంకు రుణా లు రికవరీ సంక్షేమ పథకాలపై చర్చి స్తాం.

మండల మహిళా సమాఖ్య ఎందుకు నిరుపయోగంగా ఉంది?

భవన నిర్మాణం పూర్తయి చాలారోజులు అయింది. కరెంట్, మరుగుదొడ్ల నిర్మాణం, ప్రహరీతో పాటు తదితర సౌకర్యాలు సమకూర్చలేదు. అందుకే అందులోకి వెళ్లలేదు.

పోలీసుల ఆధ్వర్యంలో హరితహారం

మల్దకల్: మండలకేంద్రంలో బుధవారం పోలీసులు హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. గద్వాల సీఐ దామోదర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు వాటిని పరిరక్షిస్తేనే హరితహారం విజయవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సూర్యప్రకాశ్ ఏంపీడీఓ గోవిందరావు, తహసీల్దార్ రాజు, కానిస్టేబుళ్లు వెంకటేశ్‌గౌడు శ్రీనివాసరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధి ఈసీ శివజ్యోతి పాల్గొన్నారు.

బస్సులు నిలపాలంటూ విద్యార్థుల రాస్తారోకో



తుమ్మలపల్లి స్టేజీలో రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

గట్టు: తుమ్మలపల్లి గ్రామ స్టేజీలో బస్సులను నిలపాలంటూ గ్రామానికి చెందిన విద్యార్థులు బుధవారం తుమ్మలపల్లి స్టేజీ దగ్గర ఉన్న రాయిచూరు, కర్నూలు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ ఆందోళనలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ రోడ్డు నుంచి అయిజకు వెళుతున్న కర్నూలు డిపో బస్సులు నిలపడం లేదని ఈ సందర్భంగా విద్యార్థులు మండిపడ్డారు. బస్సులు నిలపకపోవడంతో తాము పాఠశాలకు సమయానికి వెళ్లలేక పోతున్నామని వాపోయారు. గంట పాటు జరిగిన ఆందోళనతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఉన్నతాధికారులు స్పందించకుంటే ఆందోళన మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

డ్రైవరు నిర్లక్ష్యంపై
విద్యార్థుల ఆగ్రహం

● రోడ్డుపై బైఠాయించి నిరసన

గద్వాలటౌన్ : పట్టణ సమీపంలోని గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాల ముందున్న విద్యార్థులను ఎక్కించుకోకుండా నిర్లక్ష్యంగా బస్సు నడిపి ఇద్దరు విద్యార్థులను తీవ్ర గాయాల పాలుచేసిన డ్రైవరుపై కఠినచర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండు చేశారు. బుధవారం డిపో వద్దకు చేరుకున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు డ్రైవర్ల తీరును నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించారు. కళాశాలకు వెళ్లేందుకు సమయానికి బస్సులు రావని, తిరిగి వచ్చేటప్పుడు కళాశాల వద్ద ఆపకుండా డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. ఈసందర్భంగా విద్యార్థులు డ్రైవర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగడంతో పట్టణ ఎస్‌ఐ శ్రీనివాస్ అక్కడకు చేరుకుని విద్యార్థులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఈసందర్భంగా మాట్లాడిన పలు విద్యార్థి సంఘాల నాయకులు కళాశాలలో 200మంది విద్యార్థులు ఉండగా వారందరూ పట్టణం నుంచే వెళ్లాల్సి ఉందని, గోనుపాడు వరకు ప్రత్యేక బస్సు నడపాలని కోరారు.దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.





ధర్నాలో కూర్చున్న విద్యార్థులు, (ఇన్‌సెట్లో) విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

భీమా లిఫ్టు నీటితో
గొలుసు కట్టు చెరువులన్నీ నింపుతాం

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



లిఫ్టు స్విచ్ ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే

కొత్తకోట: భీమా లిఫ్టు ద్వారా గొలుసు కట్టు చెరువులను నీటితో నింపి మొత్తం ఆయకట్టును సాగులోకి తీసుకొస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం భీమా ఎత్తిపోతల పథకం ఫేజ్- 2 లిఫ్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకరసముద్రం రిజర్వాయర్ బండ్ పూర్తి అయ్యి ఉంటే ఈ ఖరీఫ్‌లోనే ఎడమ, కుడి కాలువల ద్వారా నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేవాళ్లమన్నారు. 24 గంటల విద్యుత్‌కు అనుమతి పొంది ఎడమ కాలువ పరిధిలోని 15వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జూరాల ప్రాజెక్టు ఎగువ నుంచి వరద వస్తే మూడు మోటర్లను రెగ్యులర్‌గా నడిపి సాగు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. గతేడాది నియోజకవర్గంలో 20 చెరువులు నింపగా ఈ ఏడాది వంద చెరువులు నింపుతామన్నారు. అంతకు ముందు లిఫ్టు ద్వారా బయటకి వస్తున్న నీటికి పూజలు చేసి పూలు చల్లారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ గుంతమౌనిక, మదనాపురం మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ, సర్పంచులు చెన్నకేశవరెడ్డి, బాలరాజు, బీచుపల్లి నాయుడు, ఎంపీటీసీలు బాబురెడ్డి, సంజీవులు, సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, భీంరెడ్డి, అలీమ్, మోహన్‌కుమార్, వెంకటన్నగౌడ్, ప్రశాంత్, శేఖర్‌గౌడ్, హరిశ్చంద్రారెడ్డి, కటిక శ్రీను, వాసీంఖాన్ తదితరులు ఉన్నారు.

పాలకుల వైఫల్యంతోనే
యువతకు ఉపాధి కరువు

● ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు

గద్వాలటౌన్: పాలకులు అవలంభిస్తున్న లోపభూయిష్టమైన విధానాల వల్లే విద్య, ఉపాధి హక్కులకు యువత దూరమవుతున్నారని ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవ్ ఇండియా, ఛేంజ్ ఇండియా లాంగ్ మార్చ్ పోస్టర్‌ను బుధవారం సీపీఐ కార్యాలయంలో విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారమే పరమావధిగా వ్యవహరిస్తున్న పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమమార్గంలో సంపాదిస్తు తిరిగి అక్రమ మార్గంలో అధికారాన్ని దక్కించుకోవడమనే రాజకీయ క్రీడలో విలీనమై పోయారని ఆరోపించారు. యువతను, విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకే తాము కన్యాకుమారి నుంచి హుస్సేనివాల పంజాబ్ వరకు జులై 15 నుంచి లాంగ్‌మార్చ్ ప్రారంభించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఉప్పేరు కృష్ణ, జహంగీర్, వెంకటేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

'యువత సన్మార్గంలో నడవాలి'

● నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

పాలెం (బిజినేపల్లి) : యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గంగారం అన్నారు. బుధవారం మండలంలోని పాలెం శ్రీవెంకటేశ్వర డిగ్రీ, జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గంగారం మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల యువత పెడదారిన పడుతున్నారని అలా చేయకుండా సన్మార్గంలో నడిచి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు ఐటి కంపెనీల్లో విచ్చలవిడిగా మాదకద్రవ్యాల సరఫరా జరుగుతుందని వాటిని నిరోధించడానికి యువత మేల్కొనాలన్నారు. విద్యార్థులు మాధకద్రవ్యాలను వ్యతిరేకించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేందుకు ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని తెలిపారు. లక్ష్యసాధనకై అడుగులు వేయాలని ఎలాంటి అడ్డంకులు ఎదురైనా లెక్క చేయకుండా మాదకద్రవ్యాలు గుట్కా, పొగతాగడం, గంజాయి వంటి వాటికి బానిసలు కాకూడదన్నారు. మత్తుకు బానిసైతే నాడీవ్యవస్థ దెబ్బతింటుదన్నారు. చదువుపై నిర్లక్ష్యం వద్దు. సమాజంలో చదువే పెద్ద సంపదగా క్రమశిక్షణతో మెలిగి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు, ఎక్సైజ్ ఎస్సైలు మల్లికార్జున్, కవిత, ప్రదీప్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌సింగ్, వేణు, ప్రభు, సాయికొండలు, నర్సింహులు, శ్రీనివాసులు తదితరులున్నారు.

అంతా గప్‌చుప్..!

● జూరాల అధికారుల్లో ఆందోళన
● నాగర్‌దొడ్డి అక్రమార్కులు ఎవరు.. ?
● డివిజన్ లో ఎటుచూసినా దీనిపైనే చర్చ

గద్వాల: జూరాల ముంపు గ్రామం నాగర్‌దొడ్డిలో లేని నిర్మాణాలను ఉన్నట్లు చూపి పరిహారం కాజేసేందుకు ప్రయత్నించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు వార్తా కథనాలు వెలుబడటంతో జూరాల ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న పలువురు అధికారుల్లో ఆందోళన నెలకొన్నన్ననననది. బుధవారం ఏడివిజన్‌లో చూసిన ఈవిషయంపై చర్చ జరుగుతోంది. అక్రమార్కులతో చేతులు కలిపి పరిహారంలో వాటా పొందేందుకు చేసిన ప్రయత్నం వెలుగుచూసే అవకాశం ఉండటంతో అంతా గప్‌చుప్‌గా ఉన్నారు. ముంపునకు గురవుతున్న భూపరిధిని మార్చి, భూసేకరణ చేశారని కోట్లలో పరిహారం పొందేందుకు చేస్తున్న ప్రయత్నంపై కొంత మంది ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. సాగునీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు దీనిపై ఓ కమిటీ వేశారు. కమిటీ నివేదిక ప్రకారం అధికారులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ సిద్దపడుతన్నట్లు సదరు అధికారులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని దీనిని నుంచి బయట పడేందుకు తెర వెనుక తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. సర్వే చేసిన అధికారులు ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో ఉన్నతస్థానంలో కీలక పదవుల్లో పనిచేస్తున్నారు. మరికొందరు పదోన్నతితో ఉమ్మడి జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులో పనిచేస్తున్నారని సమాచారం. 2007లో నాగర్‌దొడ్డి ముంపు గ్రామంలోని 96 ఇళ్లకోసం వెలువరించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్, డ్రాఫ్ట్ డీక్లరేషన్‌ల అనంతరం వివాదం చెలరేగింది. గ్రామానికి రూ.19 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉందని భూ సేకరణ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. 2015లో అప్పటి భూసేకరణ అధికారి పరిహారం అందించేందుకు గాను అవార్డు ఎంక్వైరీకన్న ముందు అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలను క్రాస్ ఎగ్జామిన్ కోసం పంచాయతీ రాజ్ శాఖకు పంపించారు. ఈ దశలో నాగర్‌దిడ్డి ముంపు పరిహారంలో అక్రమాలు జరిగినట్లు వార్తా కథనాలు వెలుబడటంతో అది కాస్త నిలిచిపోయింది. ఈ దశలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్, డ్రాఫ్ట్ డిక్లరేషన్ల కాల పరిమితి ముగిసింది. దీంతో ఆ ప్రపాదనలు, ముంపు పరిహారం అటకెక్కింది. ఇటీవలే మళ్లీ నాగర్ దొడ్డి ముంపు గ్రామానికి సంబంధించి 96 ఇళ్ళ కోసం తాజాగా గత ఏడాది నవంబర్ 17న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేశారు. డ్రాఫ్ట్ డీక్లరేషన్ జారీ కోసం కలెక్టర్‌కు పంపారు. ఇలా ఒకసారి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కాల పరిమితి ముగియడం, మరోసారి జారీచేయడంతో ఈ సమయంలోనే నాగర్‌దొడ్డి అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్దపడుతోందని వార్తాలు వస్తుండటంతో మళ్ళీ ముంపు పరిహారం కథ కంచికేనా అంటూ ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయిజలో మార్మోగిన జైశ్రీరామ్ నినాదం

● కదం తొక్కిన చిన్నారి వానర సైన్యం

అయిజ: అయిజలో చిన్నారి వానర సైన్యం కదం తొక్కింది. జై శ్రీరామ్ నినాదాలు మార్మోగాయి. హనుమాన్ వేషధారణతో ర్యాలీగా బయలు దేరిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. పురాణ వానర సైన్యాన్ని గుర్తు చేశారంటు చెప్పుకుంటున్నారు. అక్షర టాలెంట్ పాఠశాల విద్యార్థులు కొత్తకుండలో పుణ్య నదీమ నీటిని తెచ్చి గరుడ స్థంభాన్ని శుద్ధిచేశారు. బుధవారం గద్వాల రహదారిలోని అభయ వీరాంజనేయస్వామి గరుడ స్తంభ ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించారు. అయిజలోని కట్టకింది తిమ్మప్ప సమీపంలో గద్వాల రహదారిలో ఉన్న అభయ వీరాంజనేయస్వామి ఆలయమందు గరుడ స్తంభ ప్రష్ట మహోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 1 వ తేదిన ప్రారంభమైన ఈ ఉత్సవాలు 2 వ తేది కూడా కొనసాగాయి. 1 వ తేది మంగళవారం ఉదయం 5 గంటలకు ఏలే వీరెష్ దంపతులు హోమం నిర్వహించారు. గణపతి పూజా, పుణ్యావాచనం, ఋత్విగ్వరణము, కళశస్థాపన, నవగ్రహ, వాస్తు ఆవాహనపూజ, మంగళహరతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. 2 వ తేది బుదవారం ప్రభాత పూజ, దీక్షాహోమము, జప దశాంశహవనము, శాంతిహోమం, రక్షాహోమము, ప్రతిష్టాహోమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అంగరంగ వైభవంగా గరుడ స్తంభ ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమాలు కొనసాగించారు. గరుడ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు జరిగే 2 రోజులు ఉత్సవాల్లో పాల్గొటానికి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన, వసతి కల్పించారు. ఈ మహోత్సవ కార్యక్రమములో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



నీటితో గరుడ స్తంభాన్ని పుణీతం చేస్తున్న చిన్నారి బాలురు

ఆశ్రమ విద్యాలయాల్లో ఉపాధ్యాయులను నియమించాలి

● ఐటీడీఏ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అమ్రాబాద్: వివిధ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ఉపాధ్యాయులను నియమించాలని కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శి రేణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయితే విద్యార్థులకు అన్ని రకాలుగా మేలు చేస్తామని హామీ ఇచ్చి కనీ సం పాఠశాలల్లో ఉపాధ్యాయులను కూడా ని యమించలేని దౌర్భాగ్యం నెలకొందని విమర్శించారు. యూత్ కాంగ్రెస్ తాలుకా అధ్యక్షుడు చత్రునాయక్ మాట్లాడుతూ ఆశ్రమ విద్యాలయాల్లో వసతి గృహాల్లో నెలకొన్న మౌళిక సమస్యలను పరిష్కారం చేసి విద్యార్థులకు అన్ని రకాలుగా మేలు చేయాలని, మెను ప్రకారంగా పౌష్టికాహారం అందించాలని, ఆశ్రమ విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి వారు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మం దులు అందించాల్సిన బాధ్యత ఉందని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే శ్రీశైలం-హైదరాబాద్ రహదారి పై పెద్దఎత్తు న ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోకన్వీనర్ లింగం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తిర్పతయ్య, ఎన్ఎస్‌యూఐ నాయకులు సంతోష్, వెంకటయ్య, నాయకులు చెవ్వ బాలస్వామి, పంబలి జగదీష్‌లు మరికొంత మంది పాల్గొని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టీడీ జాఫర్‌కు అందజేశారు.

మైనింగ్ మాఫియాలో
టీఆర్ఎస్ నాయకులు

● ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తి టౌన్/ పెబ్బేరు రూరల్: మైనింగ్ మాఫియాతో టీఆర్ఎస్ నాయకులు పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నారని, దీనికి అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తోందని ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే చిన్నారెడ్డి అన్నారు. బుధవారం తన నివాసంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్ చార్జి బీరం హర్షవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర ఇన్‌చార్జి డొకూర్ పవన్‌కుమార్‌తో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ నియోజకవర్గంలోని సిరిసిల్లలో ఇసుక రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని గ్రామస్థులు అడ్డుకుంటే అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. లోక్‌సభలో ఈ విషయాన్ని ప్రస్తావించి టీఆర్ఎస్ ప్రభుత్వంపై చర్యలకు డిమాండ్ చేస్తానని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన దళితులపై ఇంత క్రూరంగా హింసిస్తారా అని ఆయన ప్రశ్నించారు. సింగోటం దేవస్థానం పరిధిలోని బొల్లిగట్టుపైన మైనింగ్ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సింగోటం బొల్లిగట్టు మైనింగ్‌ను అడ్డుకోవడానికి త్వరలో కాంగ్రెస్ అధిష్టాన బృందం రానుందన్నారు. పోలీసులు టీఆర్ఎస్ నాయకులకు తొత్తులుగా మారి సామాన్య ప్రజలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ జిల్లా నాయకులు తిరుపతయ్య, రాగివేణు, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, కిరణ్, పాన్‌గల్ పార్టీ ఇన్‌చార్జి వెంకటయ్య, కొత్తకోట ఇన్‌చార్జి ఉమామహేశ్వర్, జగదీశ్వర్, రాజశేఖర్‌గౌడ్, విష్ణు, హరిప్రసాద్, ఎండీ. బాబా పాల్గొన్నారు. పెద్దగుట్ట లైసెన్స్ రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. బుధవారం శాఖాపూర్ గ్రామ సమీపాన ఉన్న పెద్దగుట్టను పరిశీలించారు. గత సీమాంధ్ర ప్రభుత్వం మైనింగ్ లైసెన్స్ ఇచ్చిందని 2014లో లైసెన్స్ రద్దు అయిపోయిందని తెలంగాణ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా లైసెన్స్‌ను రెన్యువల్ చేసిందన్నారు. మైనింగ్ వల్ల గ్రామానికి ఆదాయం వస్తుందని కొందరు పేర్కొనగా అందరు కూర్చొని మాట్లాడుకొని నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే చెప్పారు.

వంట గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ సమాచార ఫోన్ నెంబర్లు
08546278365, 9515641645, 7013959880

వంట గ్యాస్ సిలిండర్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం
9666023456

సినిమా గైడ్



భువనేశ్వర్ - గౌతమ్‌నంద
శివసాయి - ఫిదా
మాధవ్ - నయాంభాయ్

కూరగాయల ధరలు



టమాట	80	చిక్కుడు	60
వంకాయ	60	ఉల్లి	20
కాకర	60	బీన్స్	80
బెండ	40	బీట్‌రూట్	60
దొండ	40	పచ్చిమిర్చి	80
ఆలు	30	క్యారెట్	80
క్యాబేజీ	30	ముల్లంగి	40
కాలీఫ్లవర్	40	చిలగడదుంప	40
గోరుచిక్కుడు	40	దోసకాయ	30

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం

- పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు తాపాలి
- మానవపాడు పీహెచ్‌ సీ వైద్యుడు రాజు సూచన
- గ్రామాల్లో అవగాహన కల్పించాలని అంగన్‌ వాడీ వర్కర్లకు పిలుపు
- పలు చోట్ల సాగిన తల్లిపాల వారోత్సవాలు


మానవపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతున్న వైద్యుడు రాజు


అయిజ మండలం మేడికొండలో తల్లిపాల వారోత్సవాలు జరుగుతున్న దృశ్యం

మానవపాడు: తల్లిపాలే బిడ్డలకు శ్రేష్ఠమని, కనుక శిశువులకు తల్లిపాలే పట్టాలని మండలకేంద్రం పీహెచ్‌ సీ వైద్యుడు రాజు సూచించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఇటిక్యాల, మానవపాడు మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం జరిగింది. ఇందులో వైద్యుడు పాల్గొని మాట్లాడారు. ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభమైన వారోత్సవాలు ఏడవ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాపించాలన్నారు. దీని వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి అప్పటి నుంచే పెరుగుతుందని తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఆరునెలల వరకు బిడ్డకు ఎలాంటి ఆహారం ఇవ్వరాదని, కేవలం తల్లిపాలే తాపాలని చెప్పారు. ఈ మేరకు అంగన్‌ వాడీ కార్యకర్తలు గ్రామాల్లో తిరిగి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ పిల్లల్లో నైపుణ్యాలు పెంచేందుకు నూతన విధానాలను అవలంబించాలన్నారు. 3 నుంచి 4, 4నుంచి6 సంవత్సరాల వరకు వయసు గల పిల్లలను వేర్వేరుగా కూర్చోబెట్టి నైపుణ్యాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ ఆస్మా, సూపర్వైజర్లు బాలీశ్వరి, అరుణ, బాలమణి, వెంకటేశ్వరి, పలుగ్రామాల అంగన్‌ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పైపాడులో తల్లిపాల వారోత్సవాలు

వడ్డేపల్లి : మండలంలోని పైపాడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణులకు ముర్రుపాల ప్రాముఖ్యత, నవజాత శిశువు సంరక్షణ గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మేడికొండలో..

అయిజ: మండలంలోని మేడికొండలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం జ్యోతి గర్భిణులు, బాలింతలను సమావేశ పరచి తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేశారు. తల్లి పాలు పిల్లలకు అమృతం లాంటివని చెప్పారు. తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, అంతేగాక తేలికగా జీర్ణమవుతాయని కనుక వాటిని తాపితే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని చెప్పారు. శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమములో చైతన్య, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ

గ్రామాభివృద్ధే లక్ష్యం

● హన్మన్న గౌడ్, సర్పంచ్‌ , తూంకుంట



అయిజ: తూంకుంట గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నానని ఆ గ్రామ సర్పంచ్‌ హన్మన్న గౌడ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన్ను ఆంధ్రజ్యోతి బుధవారం పలకరించగా పలు విషయాలు వెల్లడించారు.

సీసీ రోడ్ల నిర్మాణాలు చేశారా?

గ్రామంలో ఉపాధిహామీ కింద దాదాపు రూ.16లక్షలతో సీసీ రోడ్లు వేయించాం. అలాగే 2 కల్వర్టులు పూర్తి చేశాం. డ్రైనేజీలను నిర్మించాం.

తాగునీటి సరఫరాకు ఎలాంటి ఏర్పాట్లు చేశారు?

ప్రజలకు తాగునీటి కొరతను తీర్చటం కోసం 10 బోర్లు వేయించాం. 6 మినీ వాటర్ ట్యాంకులు నిర్మించాము. తాగునీటి పైపులైను ఏర్పాటు చేశాం

ఇంకా ఏయే అభివృద్ధి పనులు చేశారు.?

పాఠశాల అదనపు గది నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, తీగలు ఏర్పాటు చేశాం. ప్రస్తుతం ఇంకా పలు చోట్ల సీసీ రోడ్లు నిర్మించాలి. అలాగే గ్రామంలోని మురుగునీటిని బయటకు తీసుకెళ్లటానికి మురుగు కాలువలు నిర్మించాలి. విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇంకా గ్రామానికి కావాలి. అధికారులు సహకరిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

ఊరుచావిడి నిర్మాణానికి భూమిపూజ

వడ్డేపల్లి: మండలంలోని పైపాడు గ్రామంలో బుధవారం గ్రామ చావిడి నిర్మాణానికి భూమిపూజ చేశారు. గతంలో ఉన్న చావిడి శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన చావిడి నిర్మించేందుకు గ్రామ ప్రజలు పూనుకున్నారు. ఈ క్రమంలో సర్పంచ్‌ సమక్షంలో యోగి నారాయణ స్వామి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

ఇటిక్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాజాత బృందం చేత గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహింపజేస్తోంది. అందులోభాగంగా బుధవారం కళాజాతా బృందం సభ్యులు సాసనూలు, దువాసిపల్లి గ్రామాల్లో కళాజాతా నిర్వహించి హరితహారం, మరుగుదొడ్లు, సీజనల్ వ్యాధులు, బాల్యవివాహాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ జయరామయ్య, కళాజాత బృందం సభ్యులుపార్వతమ్మ, సికిందర్, రమాదేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ వితరణ

అయిజ: మండలకేంద్రంలోని భరత్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు (1996వ సంవత్సర బ్యాచ్‌) ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 250 మంది విద్యార్థులకు వాటిని అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నీలొద్ది శ్రీకాంత్, జెమిని మద్దిలేటి, గోపాల్, శ్రీనాథ్, శ్రీను, నర్సింగ్‌రావు, రవీంద్రరెడ్డి, తిర్మల్‌రెడ్డి, ధనుంజయ్, సతీష్, రాజేష్ పాల్గొన్నారు.


నోట్ బుక్కులు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలి

- విద్యాశాఖ కస్టోడియల్ జిల్లా అధికారి సూచన
- అలంపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల తనిఖీ


తరగతి గదిని పరిశీలిస్తున్న అధికారి

అలంపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ కస్టోడియల్ అధికారి రామకృష్ణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఇన్‌ చార్జి హెచ్‌ ఎం నాగలక్ష్మితో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారంగా, నాణ్యతతో అందించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున పరిశుభ్రమైన వాతవరణంలో మంచినీటితో భోజనాన్ని తయారు చేయించాలన్నారు. తర్వాత తరగతి గదులు శిథిలావస్థలో ఉండడంతో వాటిని పరిశీలించి నూతన అదనపు గదుల నిర్మాణాలకు ప్రతిపాదనలు తయారు చేసి డీఈఓకు అందజేయాలని చెప్పారు. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేసి సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థుల నైపుణ్యాలు, ప్రతిభను పరిశీలించారు. హరితహారం అమలుకు పాఠశాల ఆవరణలో 150మొక్కలను నాటాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, అయ్యన్న, సరిత, ప్రణీత, రమణారెడ్డి, రామాంజనేయ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మారమునగాలలో హరితహారం

ఉండవల్లి: మండలంలోని మారమునగాల గ్రామంలో బుధవారం హరితహారంలో భాగంగా వెయ్యి మొక్కలు నాటారు. ఎంపీడీఓ మల్లికార్జున్, వీఆర్ఓ ఈశ్వరయ్య, కార్యదర్శి దిలీప్‌కుమార్ తదితరులు గ్రామప్రజలు, ఉపాధి కూలీలతో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలనుసంరక్షించాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులు, ప్రజలపై ఉందని ఎంపీడీఓ సూచించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మానవపాడు: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎంఈఓ శివప్రసాద్ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంను పంపిణీ చేసినట్లు చెప్పారు. తర్వాత ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఉత్తీర్ణత శాతం పెంచాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందేలా చూడాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంఈఓ శివప్రసాద్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పరిహారం పెంపునకు కృషి

- ఇతర ప్రాంత వాసులే కావాలని చేస్తున్న రాజకీయం
- భూసేకరణలో గతంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయలేదు
- రెచ్చగొట్టే విధంగా వ్యవహరించొద్దు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మించే ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం పెంపునకు కృషి చేస్తానని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. నిర్వాసితులతో జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో కలిసి మాట్లాడారు. ఎకరాకు రూ 5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు పరిహారం చెల్లించనున్నట్లు కలెక్టర్ వెల్లడించాడన్నారు. అయినా పరిహారం పెంచేందుకు ప్రయత్నిస్తానని చర్చించిన రోజునే నిర్వాసితులకు సూచించానని బుధవారం జడ్చర్లలో మంత్రి విలేకరులకు వివరించారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారి భూములు ఉన్నాయని, వారే కావాలని రాజకీయం చేస్తున్నారని, వీరికి తోడు మరికొందరు జతయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వాలు భూసేకరణ చేపట్టిన సందర్భంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయలేదని సూచించారు. నిర్వాసితులను పక్కదోవ పట్టించేందుకు కావాలనే రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురవుతున్న ఉదండాపూర్, వల్లూరు గ్రామాలకు చెందిన 90శాతం గ్రామస్థులు, ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా ఉన్నట్లు స్పష్టం చేయడంతో పాటు సర్వే పనులకు సంబంధించిన ప్రక్రియకు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. గతంలో భూసేకరణ చేపట్టిన సందర్భంలో ఎకరాకు కేవలం 30వేల నుంచి 40వేల రూపాయలు మాత్రమే చెల్లించిందని, నాడు అప్పటి ముఖ్యమంత్రిని కలిసి, పరిహారం పెంపు కోసం ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మించుకుంటే జడ్చర్ల ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని, అందుకు ప్రతిపక్షాలు సైతం సహకరించి, కలిసిముందుకు రావాలని హితవు పలికారు. ముంపునకు గురవుతున్న గ్రామాల్లో ఇంటి విలువతో పాటు అదనంగా రూ.12లక్షల 50వేలు ఒకే కుటుంబంలో రెండు కుటుంబాలుంటే మరో రూ.12లక్షల50వేలు చెల్లిస్తున్నట్లు వివరించారు. అదే కుటుంబంలోని యువతి, యువకులకు అదనంగా రూ.1లక్ష20వేల ఇవ్వనున్నట్లు వివరించారు. అలాగే బాదేపల్లి పాతబజారు సమీపంలోని శ్రీరంగనాయకస్వామి గుట్టను యాత్రస్థలంగా రూపుదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

జలదోపిడీని అడ్డుకుంటాం

- కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి



జలదీక్షలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

వంగూరు : ఉల్పర రిజర్వాయర్ ద్వారా నల్గొండకు సాగునీరు తీసుకెళ్లడంతో ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, జలదోపిడీని అడ్డుకుంటామని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. బుధవారం వంగూరులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అక్రమ సాగుజలాల దోపిడీపై ఒక్కరోజు జలదీక్ష చేపట్టారు. కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డితో పాటు అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, యడ్మ కిష్టారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. కేఎల్ఐ ద్వారా కల్వకుర్తి ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడారు. ఉల్పర రిజర్వాయర్ ద్వారా రూ.12 వేల ఎకరాల సాగు భూమి ముంపునకు గురవుతుందని, భూములు కోల్పోయినప్పటికీ ఈ ప్రాంతానికి సాగునీరు అందించకుండా నల్గొండకు నీళ్లు తీసుకుని పోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వం గూరు మండలంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించిన తర్వాతనే నల్గొండకు నీళ్లు తీసుకుపోవాలని అలా జరగని పక్షంలో ప్రాజె క్టు నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే యడ్మ కిష్టారెడ్డి మా ట్లాడుతూ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు .సమిష్టిగా ఉద్యమించి సాగునీరు సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని కిష్టారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, నాయకులు సత్యనారాయణ, వెంకట్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బస్సు కోసం విద్యార్థుల రాస్తారోకో



రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

నారాయణపేట రూరల్: పాఠశాల సమయంలో మండలంలోని పేరపళ్ళ మీదితండా స్టేజీ దగ్గర బస్సులు ఆపడం లేదని, తమ తండాకు ప్రత్యేక షెటిల్ బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు బుధవారం స్టేజీ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సమయంలో మద్దూర్, వత్తుగుండ్ల మీదుగా వచ్చే రెండు బస్సుల్లో ఒకటి మీదితండా స్టేజీ వద్ద ఆపకపోవడంతో ఒకే బస్సులో విద్యార్థులు సరిపడక టాప్‌సర్వీస్‌తో నరక యాతన అనుభవిస్తున్నామన్నారు. ఏ క్షణంలో ఏప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళనలో పాఠశాలకు వెళ్ళాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మీది తండా నుంచి దాదాపు 150మంది వరకు విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నారని తమకోసం ప్రత్యేకంగా నారాయణపేట నుంచి మీదితండాకు షెటిల్ బస్సును ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. విషయం తెలుసుకున్న టీఎ-2 కవితా రాథోడ్ ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తామని హామీనివ్వడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించారు.

'కల్వకుర్తికి సాగునీరందిస్తాం'

మిడ్జిల్ : కేఎల్ఐ ద్వారా కల్వకుర్తి ప్రాంత రైతులకు సాగునీరందించడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కేఎల్ఐ పనులను కల్వకుర్తి ప్రాంత విద్యార్థులకు చూపించేందుకు బుధవారం చిల్వేర్ గ్రామ శివారులోని దుందుబీవాగుపై నిర్మిస్తున్న కేఎల్ఐ ఆక్విడేట్ వద్దకు చేరుకున్నారు. ఆక్విడేట్ పనులు జరుగుతున్న తీరును విద్యార్థులకు వివరించారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులు నిర్లక్ష్యమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎవరూ అపలేరని, అడ్డుకునేందుకు కుట్రలు పన్నితే ప్రజలే బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కల్వకుర్తి జెడ్పీటీసీ ఆశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, నగరపంచాయతీ కౌన్సిలర్ బృంగి ఆనంద్‌కుమార్, వైస్ ఎంపీపీ పర్వతాలు గౌడ్, కల్వకుర్తి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాములు, విద్యార్థులు ఉన్నారు.

విభజించి పాలిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే చిన్నారెడ్డి

పెబ్బేరు: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విభజించి పాలిస్తుందని ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆరోపించారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో బుధవారం విలేఖర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఉతర తెలంగాణ మీద ఉన్న ప్రేమ దక్షిణ తెలంగాణ మీద లేదని ఆరోపించారు. 90 శాతం నీటి వసతి ఉన్న కరీంనగర్ జిల్లా శ్రీరాంసాగర్ పునరుజ్జీవనికి రూ.2వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించిందని, వెనకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లా లో కేవలం 14 శాతం మాత్రమే నీటి వసతి కలిగి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని జూరాల, ఆర్డీఎస్‌లను రీడిజైన్ చేయాలని డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టు 18 టీఎంసీల అనుమతి ఉన్నా 9 టీఎంసీని కూడా వినియోగించుకోలేని పరిస్థితిలో ఉన్నామని గుర్తు చేశారు. రెండు ప్రాజెక్టుల ద్వారా 3 లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరు అందివచ్చని అన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి జూరాల, ఆర్డీఎస్ పునరుజ్జీవం పోసి లిఫ్టులు ఏర్పాటు చేసి ఫీడర్ కాలువ ద్వా రా నీరు అందించి రైతులకు న్యాయం చేయాల న్నారు. సమావేశంలో ఆయనతో పాటు సర్పం చు అక్కిసుశీల, హరిశంకర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సురేందర్‌గౌడ్, మన్నెం, రాజశేఖర్, ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

108 వాహనంలో మహిళ ప్రసవం

